ఈపాస్ మిషన్‌లో ఎరువులు విక్రయించాలి

ఎరువుల నిల్వలు, రికార్డ్‌లను పరిశీలిస్తున్న ఏడీఏ విజయనిర్మల

మెదక్‌రూరల్, ఫిబ్రవరి 22: షాపుల నిర్వాహకులు ఈ పాసు మిషన్ ద్వారా ఎరువులు విక్రయించాలని ఏడీఏ విజయనిర్మల అన్నారు. జిల్లా కేంద్రంలోని సొసైటీలు, ఎరువుల దుకాణాలను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ దుకాణాల యజమానులు రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలనారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే ఎరువుల షాపుల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక సహకారసంఘం చైర్మన్ హన్‌మంత్‌రెడ్డి. ఏఈవో రాజశేఖర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడిగా అశోక్

మెదక్, ఫిబ్రవరి 22 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం యూనియన్ సమావేశాన్ని మెదక్ డివిజన్ ప్రాంగణంలో ఓరం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, కంపెనీ అధ్యక్ష, కార్యదర్శుల అనుమతి మేరకు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అశోక్‌ను నియమించినట్లు తెలిపారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నాయకత్వం, కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు తనపై నమ్మకంతో పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు చేతిరాత మార్చుకోవాలి

రామాయంపేట, ఫిబ్రవరి 22: పదో తరగతి పరీక్షల్లో చేతి రాత మార్చుకోవాలని విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రమ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చేతిరాత పరీక్షలు నిర్వహించారు. చేతి రాతతో పేపర్లు దిద్దేవారికి కూడా సునాయసంగా ఉంటుందన్నారు. మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహిస్తున్న హెచ్ఎం రమ

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రామాయంపేట, ఫిబ్రవరి 22: అపరిచిత వ్యక్తులు ఫోన్లు చేస్తే జాగ్రత్తలు పాటించాలని, లేకుంటే ఖాతాలోని సొమ్ము ఖాళీ అవుతుందని సీఐ వెంకటరాజాగౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రామాయంపేటకు చెందిన ఓ వ్యాపారి వద్ద నుంచి గుర్తుతెలియని వ్యక్తి దుకాణానికి సంబంధించిన శానిటరీ వస్తువులు తమ వద్ద ఉన్నాయని, తక్కువ ధరకే ఇస్తామని నమ్మబలికాడు. ఆ వ్యక్తి మాటలు నమ్మిన వ్యాపారి రూ.67,400 డబ్బులిచ్చి మోసపోయాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటికే సదరు నేరగాడు ఆ డబ్బును ఇతర సామగ్రి తీసుకునేందుకు వాడుకున్నాడు.

డంపింగ్‌యార్డును రద్దు చేయాలి

నర్సాపూర్‌లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి 22: డంపింగ్ యార్డు ఏర్పాటును రద్దు చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ప్యారానగర్‌లో ఏర్పాటుచేస్తున్న డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం ఆరో రోజుకు చేరుకున్నది. జేఏసీ నాయకులు మాట్లాడుతూ డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ ప్రతిఒక్కరూ ముందుకొచ్చి దీక్షలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేందర్, చంద్రశేఖర్, నాగభూషణం, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 22: మార్చి 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలని పోలీస్ అధికారులకు జూనియర్ సివిల్ జడ్జి సిరిసౌజన్య సూచించారు. అవకాశాన్ని ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ సాయిప్రభాకర్, పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి సిరిసౌజన్య

పాఠశాలకు గేటును బహూకరించిన హెచ్ఎం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 22: మిర్జాపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం బాలరాజ్ సొంత డబ్బును వెచ్చించి పాఠశాలకు గేటును బహూకరించారు. కోతులు రాకుండా వంటగదికి ఇనుప గ్రిల్ ఏర్పాటు చేయించారు.

స్వామి దయతో అందరూ బాగుండాలి: ఎమ్మెల్యే



ముట్రాజ్‌పల్లిలో లక్ష్మీనర్సింహ్మ స్వామిని దర్శంచుకున్న ఎమ్మెల్యే

శివపార్వతుల కల్యాణంల్లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, భక్తులు

కౌడిపల్లి, ఫిబ్రవరి 22: స్వామి దయతో ప్రజలందరూ సుఖశాంతులు, పాడి పంటలు బాగా పండి చల్లగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ముట్రాజ్‌పల్లి గ్రామంలో లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో 10వ వార్షికోత్సవాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, మాజీ ఎంపీపీ రాజు నాయక్, ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ సంజీవ్, నాయకులు రాజిరెడ్డి, అమరేర్‌సింగ్, ప్రతాప్‌గౌడ్ పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణానికి హాజరు

నర్సాపూర్, ఫిబ్రవరి 22: నర్సాపూర్‌లోని రాజరాజేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని శనివారం గురుస్వామి వీరప్ప ఆధ్వర్యంలో కనుల పండువగా జరిగింది. మహోత్సవానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, భక్తులు హాజరయ్యారు. స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, ఫిబ్రవరి 22 (నమస్తే తెలంగాణ): మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం హవేళీఘనపూర్‌లోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, సరుకుల నిల్వ, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించారు. రోజూ సమయపాలన పాటించాలని సూచించారు. సరకుల నిల్వ గదిని పర్యవేక్షించి కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలు, గుడ్ల నాణ్యతను పరిశీలించారు. వంట గదిని పరిశీలించి పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న సబ్జెక్టులపై శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

కూరగాయలు, సరుకులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 22: ఈనెల 27న జరగబోయే ఎమెల్సీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు బందోబస్తు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్లలో పోలింగ్ బూతుల వద్ద పరిస్థితుల వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలో 21 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వాటికి ఆయుధాలు కలిగిన 8 రూట్ మొబైల్ పార్టీలు విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీఎస్పీల ఆధ్వర్యంలో క్యూఆర్‌టీలు, స్టికింగ్ ఫోర్స్‌లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నెల 26న జరగబోయే ఏడుపాయల వనదుర్గామాత జాతర సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ డైవర్షన్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ఏడుపాయల్లో నిద్రిస్తారని, రాత్రి సమయంలో మఫ్టీ పార్టీలు, క్యూఆర్టీ పార్టీలు, పుల్ పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చూడాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

కోనాపూర్ సొసైటీలో కొనసాగుతున్న విచారణ

రామాయంపేట, ఫిబ్రవరి 22: మండలంలోని కోనాపూర్ సొసైటీలో రెండో రోజు విచారణ కొనసాగుతున్నది. సొసైటీ అవకతవకలపై రికార్డులను అధికారులు తనిఖీలు చేశారు. శనివారం రెండు రోజులుగా విచారణ చేపడుతున్న అధికారి యాదయ్య గతంలో సీఈవోగా పనిచేసిన గోపాల్‌రెడ్డిని విచారిస్తున్నారు. అనంతరం రికార్డులను జిల్లా అధికారులకు నివేదిక రూపంలో సమర్పించనున్నట్లు యాదయ్య తెలిపారు.

కోనాపూర్‌లో కొనసాగుతున్న విచారణ

చెవిలో పూలు పెట్టుకుని.. భిక్షాటన చేస్తూ నిరసన

మనోహరాబాద్, ఫిబ్రవరి 22: జీతాలు రాక పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ విమర్శించారు. మూడు నెలలుగా పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం కార్మికులకు వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చెవిలో పూలు పెట్టుకొని గ్రామంలో భిక్షాటన చేశారు.

మనోహరాబాద్‌లో భిక్షాటన చేస్తున్న కార్మికులు

తూప్రాన్‌లో తాగునీటి ఎద్దడి

తూప్రాన్, ఫిబ్రవరి 22: ఎండాకాలం రాకముందే తూప్రాన్ మున్సిపాలిటీ, పలు గ్రామాల్లో తాగునీటి సమస్య ఇబ్బందులకు గురి చేస్తున్నది. బిందెలు, వాటర్ డబ్బాలతో ట్యాంకర్ల వద్ద బారులు తీరుతున్నారు. తూప్రాన్‌లోని 13వ వార్డులో మిషన్ భగీరథ ద్వారా కావాల్సిన నీటి సరఫరా లేక పోవడంతో ప్రజలు ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తుండగా తాగునీటితో పాటు ఇతర అవసరాల కోసం మహిళలు, పిల్లలు ట్యాంకర్ల వద్ద బిందెలతో నీటిని పట్టుకుంటున్నారు.

తూప్రాన్ పట్టణంలోని 13 వ వార్డులో ట్యాంకర్ వద్ద నీళ్ల కోసం పోటీ పడుతున్న మహిళలు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 22: మండలంలోని రామోజిపల్లి, భూర్గుపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ యాసిన్ శనివారం తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ముందస్తులో భాగంగా పనులు చేపట్టేందుకు, మరమ్మతులు చేస్తున్నామని, వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 22: ఈనెల 23న ఆదివారం కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ దినకర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని మడూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులతో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. తిరిగి సాయంత్రం 4 గంటలకు పునఃరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు.

మనోహరాబాద్‌లో..

మనోహరాబాద్, ఫిబ్రవరి 22: మనోహరాబాద్‌లోని 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మనోహరాబాద్, కాళ్లకల్ పారిశ్రామిక వాడ, తూప్రాన్ శివ్వంపేట మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 22: మండలంలోని మిర్జాపల్లి గ్రామానికి చెందిన దుండిగళ్ల నరేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్‌నాయక్ బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులను అందజేశారు.

వధువుకు పుస్తెమట్టెలు అందజేత

రామాయంపేట, ఫిబ్రవరి 22: రామాయంపేటలోని ఎండీ యూసుబ్-నజీమాబీల కూతురు అమ్రిన్‌కు మోహన్‌నాయక్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం కార్యదర్శి అక్షయ్‌కుమార్, శ్రీకాంత్, ఎండీ అస్నొద్దీన్, శంకర్ గౌడ్, రాజు, సురేశ్, బాబు పుస్తె మట్టెలను శనివారం అందజేశారు.

అక్కన్నపేటలో స్వయం పాలన

రామాయంపేట, ఫిబ్రవరి 22: అక్కన్నపేట బీసీ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. డీఈవోగా సాత్విక్, ఎంఈవోగా వర్షిత, హెచ్ఎంగా వర్సినీ, టీచర్లుగా మరో పది మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు చేపట్టారు. హెచ్ఎం.సతీష్‌కుమార్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు

అంత్యక్రియలకు కంఠారెడ్డి ఆర్థిక సాయం

నిజాంపేట, ఫిబ్రవరి 22: నిజాంపేటకు చెందిన చింతాకుల రాజు (40) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మృతుడి అంత్యక్రియలకు రూ.5 వేలను బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, యూత్ మండల అధ్యక్షుడు మావురం రాజు, పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి, రాములు, మల్లేశం బాధిత కుటుంబీకులకు శనివారం అందజేశారు.

రేపు మల్లికార్జున స్వామి కల్యాణం

చేగుంట, ఫిబ్రవరి 22: ఈ నెల 24న చందాయిపేటలోని మల్లికార్జున స్వామి కల్యాణం నిర్వహించన్నుట్లు యాదవ సంఘం నాయకుడు నాగరాజు తెలిపారు. ఈనెల 22 నుంచి 25 వరకు నాలుగు రోజుల పాటు యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి జాతర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 23న గంగ బోనం, గంగ స్నానం, గంపలు పోవుట, 24న అగ్ని గుండంలో జ్యోతి వెలుగించుట, కేతకీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం, సదరు బోనాల నైవేద్యం, అన్నదానం, అగ్ని గుండాలు తొక్కుట, 25న ఎల్లమ్మ గుడి వద్దకు ఘటం, గంపల ఊరేగింపు, ఎల్లమ్మ జమదగ్నిల కల్యాణం, అమ్మవారికి బోనాలు, మహా నైవేద్యం సమర్పణ, పలు కార్యక్రమా లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు

నిజాంపేట, ఫిబ్రవరి 22: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి దంపతుల పెండ్లి రోజు వేడుకలను హైదరాబాద్‌లోని వారి నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నిజాంపేట మండల నాయకులు హాజరై మాజీ ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో కేక్ కట్ చేయించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు అబ్దుల్ అజీజ్, రంజిత్‌గౌడ్ ఉన్నారు.

ఈ ఎలక్ట్రికల్ రంగాల్లో ఉద్యోగావకాశాలు

మారుతి సుజుకి సీటీవో సీవీ రామన్

నర్సాపూర్, ఫిబ్రవరి 22: ఆటోమోటీవ్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ రంగాల్లో ఎన్నో ఉద్యోగావకాశాలు ఉన్నాయని మారుతి సుజుకి సీటీవో సీవీ రామన్ వెల్లడించారు. బీవీఆర్ ఐటీ కళాశాలలో బాహా ఎస్ఏఈ ఇండియా(ఎలక్ట్రికల్ బగ్గీ) పోటీలు మూడో రోజు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి మారుతి సుజుకి సిటీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అన్ని జట్ల విద్యార్థులు, పూర్వ విద్యార్థుల కమిటీలు, సాంకేతిక బృందాలు, న్యాయమూర్తులను కలిసి ఈవెంట్ గురించి వాటి ప్రాముఖ్యతను పంచుకుని విద్యార్థులను అభినందించారు. మెకానికల్ ఎలక్ట్రికల్ ఎన్నాల్యూమినేషన్ పద్ధతులను పరిశీలించి, పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబే, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేశ్ పాల్గొన్నారు.

రవాణా శాఖలో ఏజెంట్ల వ్యవస్థను రద్దు చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజ్

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్, ఫిబ్రవరి 22 (నమస్తే తెలంగాణ): మెదక్ రవాణా శాఖలో ఏజెంట్ల ద్వారానే అన్ని పనులు జరుగుతున్నాయని, ఏజెంట్ల వ్యవస్థను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ కార్యనిర్వాహక జిల్లా అధ్యక్షుడు అస్త్రగల్ల బాలరాజ్, ఎంఎస్ఎఫ్ నాయకులు సంజీవులు, ప్రశాంత్, ప్రభాకర్, శేఖర్, నర్సింలు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ.. 15 ఏండ్ల నుంచి రవాణా శాఖలో అంతులేని అవినీతి రాజ్యమేలుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్నారు. ప్రైవేట్ వ్యక్తులే అధికారులుగా చలామణి అవుతూ విధులు నిర్వర్తిస్తున్న తీరు విస్తుగొల్పుతున్నదన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

నిజాంపేట, ఫిబ్రవరి 22: ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజాంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందిగామలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామకు చెందిన షేర్ల ప్రదీప్‌కుమార్(35) మూడేండ్ల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. వ్యాధి మాత్రం నయం కాలేదు. ఈ క్రమంలో అప్పులు తీర్చే మార్గం కనబడక మనస్తాపం చెందాడు. ఇంట్లో ఫ్యాన్‌కు తాడుతో ఉరేసుకుని ప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఎసుమని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడు పేదరికంలో ఉండటంతో గ్రామస్తులు చందాలు వేసి అంత్యక్రియలు చేశారు.

ప్రదీప్‌కుమార్ (ఫైల్)

ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి

రామాయంపేట, ఫిబ్రవరి 22: ఈతచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా గీత కార్మికుడు చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందిన ఘటన రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో శనివారం జరిగింది. కుటుంబీకుల కథనం ప్రకారం.. బండి సాయగౌడ్ (56) ఎప్పటిలాగే మధ్యాహ్నం కల్లు గీయడానికి ఈతచెట్టు ఎక్కాడు. పనులు చేస్తుండగా కాలుజారి కిందపడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు వెంటనే 108కు సమాచారం చేరవేసి, అంబులెన్సు లో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూమార్తెలు ఉన్నారు.

సాయగౌడ్ మృతదేహం

సకాలంలో పరీక్షా కేంద్రానికి రావాలి

కొల్చారం, ఫిబ్రవరి 22: గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యకుమారి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 ఆదివారం రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాలకు, 6, 7, 8, 9 తరగతు ల్లో ఖాళీ సీట్లకు సాధారణ ప్రవేశ పరీక్ష నిర్వ హిస్తున్న విషయం తెలిసిందే. విద్యార్థులు పరీక్ష ప్యాడ్, హాల్‌టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఆధార్‌కార్డు, పాస్ ఫోటో తెచ్చుకోవాలన్నారు.

కొల్చారంలో కూరగాయల సంత ప్రారంభం

సంతలో కూరగాయలు కొంటున్న బీఆర్ఎస్ నాయకులు

కొల్చారం, ఫిబ్రవరి 22: మండలంలోని వరిగుంతం గ్రామంలో శనివారం కూరగాయల సంతను ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకుడు ముత్యంగారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి, అనంతరం సంత ప్రారంభించారు. పలువురు రైతుల నుంచి కూరగాయలు కొనుగోలు చేశారు. నాయకులు బూతిపురం శేకులు, సాజిత్ ఖాన్, విఠల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

అల్లాదుర్గం, ఫిబ్రవరి 22: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి శనివారం తనిఖీ చేశారు. పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అల్లాదుర్గంలోని జడ్పీహెచ్ఎస్ (బాలుర) లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ మల్లయ్య, ఆర్ఐలు సందీప్, శరణప్ప, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఇస్మాయిల్‌ఖాన్‌పేట కంది దగ్గర హెచ్ఎండీ, రేరా అప్రూవల్ ఓపెన్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచి ఇన్సెంటివ్స్ కలవు. Ph: 7095335588. NT-329045

★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986. NT-09041_All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయిములతో నమస్తే తెలంగాణ పత